2. మోసపు లోక వాంఛలను - వట్టి - యాశలతోఁ గూడికొన్న కలలు = రోసితిఁ గాన వాని - యేసుతోఁ గూడుకొంటి - వీసమైనను లేమి - లేశము లేదనుస్వామి ॥పాడుదును॥

3. పాయ నెన్నటికిని వాసిగాఁ - బాస - త్రోయను త్రోయను యని చేసెగా = రోయక న న్నావిభుఁడు - సాయమై రక్షించు నెపుడు - నా యనీతి భయములు మాని - యాయనే జయంజయమని ॥పాడుదును॥

4. చాలు చాలు పాపమా నీ చెలిమి - నిత్య - కాలము గలిగించు మృత్యుకలిమి = యేలికైన నాయిమ్మాను - యేలు నాయందు దయను - మేలిమి నగుపరచినట్టి- జాలినేఁ గంటిఁ గాన ॥పాడుదును॥

5. ధరలో దేనికి భయపడను - ఎట్టి - తరుణమైనను చేయి విడను = కరుణామయుండు నన్ను - కరుణ నేర్పరచి మున్ను మరణమందును వాని - శరణం నాశరణమని ॥పాడుదును॥

-అల్లారి పెదవీరాస్వామి

## 404 కష్టకాలమందు నోదార్పు

రా - ముఖారి తా-కురుజంపె

జడియకుము నే నే యున్నానని - కదు నెనరు వాక్కిచ్చిన యేసుని - యదుగుజాదలు వెంబడించి - నదుచుకొనరాదా - జీవా = యిదుమ లధికము గలిగిన ప్రభుని - కడకుఁ జేరరాదా ॥జడియకుము॥

1. ఇప్పుదు నిను బాధపరచెడి -ముప్పులం దలపోసి తప్పక - గొప్ప ప్రేమార్థంపు శిక్షకు - నొప్పియుండరాదా - నీ = తప్పులన్ విడి ప్రభువు నందు - మెప్పు బొందరాదా ॥జడియకుము॥

2. ఘనము ధనము సౌఖ్యంబు బోయి - వ్య - సనము శోధన మున్న యోబు - మనసు దృఢము చేసి ప్రభుని - మహిమ పరపలేదా - నీ = మనసు దృఢంబటుల జేసి - మహిమ పరపరాదా ॥జడియకుము॥

3. బీద లాజరుండు భువిని - బాధ నొందిన సాదృశ్యంపు - బోధన నీ మానసమున - పాదుకొనలేదా - యతఁ = దాదరింపఁబడిన విధము - మోద మియ్యలేదా ॥జడియకుము॥



4. మున్ను స్తెఫనును రాళ్లతోఁ గొట్టు - చున్న పగతుర కొరకు దేవుని - మిన్ను వైపునఁ జూచి యోర్చి - మన్న నదుగలేదా - నీ = కున్న శ్రమలటు లోర్చఁ బ్రభువు - తెన్నుఁ జూపలేదా ॥జడియకుము॥

5. భక్త జనులను ఖైదుకు నీడ్చి - బాధలు గావించినప్పుదు - శక్తి హీనుల మంచు యేసుని - శక్తి నమ్మలేదా - యా = యుక్తసహాయము దొరకువరకా - సక్తి నుండలేదా ॥జడియకుము॥

- బేతాళ జాన్

## 405 దేవుఁడే మన యాశ్రయము

రా - శంకరాభరణము (దావీదు కీర్తన 46) తా-ఏక

దేవుఁడే నా కాశ్రయంబు - దివ్యమైన దుర్గము = మ - హా వినోదుఁ డాపదల స- హాయుఁడై నన్ బ్రోచును - అభయ - మభయ - మభయ మెప్పు - డానంద - మానంద - మానంద మౌఁగ ॥దేవుఁడే॥

1. పర్వతముల కదిలిన నీ - యుర్వి మారుపడినను = సర్వమున్ ఘోషించుచు నీ - సంద్ర ముప్పొంగినన్ - అభయ - మభయ - మభయ ॥దేవుఁడే॥

2. దేవుఁ డెప్డు తోడుగాఁగ - దేశము వర్ధిల్లును = ఆ - తావు నందు ప్రజలు మిగుల - ధన్యులై వసింతురు - అభయ - మభయ - మభయ ॥దేవుఁడే॥

3. రాజ్యముల్ కంపించిన భూ - రాష్ట్రముల్ ఘోషించిన = పూజ్యుండౌ యెహోవా వైరిఁ-బూని సంహరించును-అభయ-మభయ-మభయ ॥దేవుఁడే

4. విల్లు విఱచు నాయన తెగ - బల్లెము నఱకు నాయన = చెల్లచెదర జేసి రిపుల - నెల్లఁద్రుంచు నాయనే అభయ - మభయ - మభయ ॥దేవుఁడే॥

5. పిశాచి పూర్ణబలము నాతోఁ - బెనుఁగులాడ జడియును = నశించి శత్రుగణము దేవు - నాజ్ఞ వలన మడియును - అభయ మభయ - మభయ ॥దేవుఁడే॥

6. కోటయు నాశ్రయమునై యా- కోబు దేవుఁ డుండఁగ = ఏటి కింక వెరవ వలయు - నెప్డు నాకుఁ బండుగ -యభయ - మభయ - మభయ ॥దేవుఁడే॥

- పంతగాని పరదేశి